U T F
# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ–520002
ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

**Shaik Sabjee** 9440016343 | **P. Babu Reddy** 9490300650

ప్రచురణార్థం

తేది: **20.02.2020**

## డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలి - యుటియఫ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) అమలు చేసిన తేదీ సెప్టెంబర్ 1, 2004 కంటే ముందు 2003 డిఎస్‌సి నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన 7000మంది ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ No.57/04/2019- P & PW ఉత్తర్వులు ప్రకారం పాత పెన్షన్ పథకం వర్తింపచేయాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ గారికి ప్రాతినిధ్యం చేసినట్లు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పెన్షన్ మరియు ప్రజా సంక్షేమ శాఖ 2020 ఫిబ్రవరి 17వ తేదీన విడుదల చేసిన ఉత్తర్వులు ద్వారా నూతన పెన్షన్ పథకం అమలుపరచిన జనవరి 1, 2004 ముందే నోటిఫికేషన్ విడుదల చేసి వ్రాత పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించి వివిధ కారణాల వలన జనవరి 2004 తదుపరి నియమింపబడిన వారికి వారి ఆప్షన్ మేరకు పాత పెన్షన్ పథకంలో కొనసాగుటకు అవకాశం కల్పించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003 డిఎస్‌సి ఉపాధ్యాయ నియామకాల కోసం ది.13.11.2003న నోటిఫికేషన్ జారీచేసి ఏప్రిల్ 2004నందు వ్రాత పరీక్షలు నిర్వహించి జూన్‌లో ఫలితాలు విడుదల చేసి నియామకాలు జరుపకుండా జాప్యంచేసి 2005 నవంబరులో నియామకాలు చేసి యున్నారు. అందువలన సుమారు 7000మంది డిఎస్‌సి 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి పాత పెన్షన్ స్కీమ్‌లో కొనసాగుటకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డిమాండ్ చేశారు.

ఇట్లు
భవదీయులు

**(షేక్ సాబ్జీ)**
అధ్యక్షులు

**(పి.బాబురెడ్డి)**
ప్రధానకార్యదర్శి